క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు



రాంప్రసాద్

ఖమ్మంరూరల్: రూరల్ మండల తహసీల్దార్‌గా బి. రాంప్రసాద్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఆయనకు పలువురు కార్యాలయ ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కూసుమంచి తహసీల్దార్‌గా సురేష్



తహసీల్దారును అభినందిస్తున్న అధికారులు

కూసుమంచి: కూసుమంచి తహసీల్దారుగా నియమితులైన సురేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆలయకు పలువురు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపారు.

తిరుమలాయపాలెం తహసీల్దార్‌గా రామకృష్ణ



రామకృష్ణ

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం తహసీల్దార్‌గా పి.వి రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖమ్మంఅర్బన్: నగరంలోని ఖానాపురం 11కెవి విద్యుత్ ఫీడర్‌లైన్ మరమ్మతుల దృష్ట్యా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఖమ్మంఅర్బన్ ఏఈ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు ఖానాపురం ప్రాంతంలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ఖమ్మం మామిళ్లగూడెం: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని గాంధీపార్కులో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఖమ్మం చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, వైస్ చైర్మన్ ఆర్.రవీంద్రరావు, ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాశరావు, ఉప్పలయ్య, సాయికుమార్, గౌస్, డాక్టర్లు హరినాథబాబు, నరసింహారావు, నర్సు సింధుప్రియ పాల్గొన్నారు.

నర్సరీలపై ప్రత్యేక దృష్టి

నేలకొండపల్లి: నర్సరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ యర్రయ్య ఆదేశించారు. మండలంలోని భైరవునిపల్లిలో వన నర్సరీ, నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ సునీత, పంచాయతీ కార్యదర్శి కె.నాగేశ్వరరావు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు బి.వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కామేపల్లి: మండలంలోని జాస్తిపల్లి గ్రామానికి చెందిన బుట్టి లలితమ్మ ఇంటి నిర్మాణానికి అవసరమైన రూ.12 వేలు విలువ చేసే రేకులను కేవీవీవీ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కొరిపల్లి శ్రీనివాస్ శనివారం అందించారు. ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు సేవ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సగుర్తి కోటేశ్వరరావు, నంద్రు వెంకన్న, బుట్టి శివ పాల్గొన్నారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	3
వంకాయ	36		20
బెండకాయ	56	పాలకూర	3
పచ్చిమిర్చి	36		20
కాకర	56	చుక్కకూర	3
బీర	46		20
దొండ	36	తోటకూర	2
పొట్లకాయ	48		10
చిక్కుడు	56	గోంగూర	2
గోరుచిక్కుడు	50		10
క్యాబేజీ	26	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	28	కొత్తిమీర	1
చామగడ్డ	56		30
క్యారెట్	26	పుదీన	1
క్యాప్సికం	60		20

-ఖమ్మం వ్యవసాయం

నగరంలో సినిమాలు

తిరుమల	ఊరుపేరు భైరవకోన
వినోద	మేడామే వెబ్- ఇంగ్లీష్, అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్
సాయిరాం	రాజధాని ఫైల్స్
ఆదిత్య	ఓయ్
శ్రీనివాస	ఈగల్
సుందర్	హను-మాన్

- ఖమ్మం గాంధీచౌక్

సమస్యల్లో పెద్దతండా..

నగరానికి దగ్గరగా.. అభివృద్ధికి దూరంగా

- డ్రెయినేజీలు, రోడ్లపై పేరుకుపోతున్న చెత్తాచెదారం
- కంపు కొడుతున్న వీధులు
- మూన్నాళ్ల ముచ్చటగా సీసీరోడ్లు



రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం



అధ్వానంగా మారిన డ్రెయినేజీ

ఖమ్మంరూరల్: పేరుకే మేజర్ పంచాయతీ. ఖమ్మం నగరానికి కూతవేటు దూరంలో ఉన్న పెదతండా పంచాయతీ అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందనే చెప్పొచ్చు. ఇక్కడ అభివృద్ధి అనేది కేవలం నాయకులు, అధికారులు చెప్పుకోవడానికే తప్పా ఆచరణలో మాత్రం మేడిపండు చందంగానే ఉంది. ఎంతమంది ప్రజాప్రతినిధులు వచ్చినా తమ బతుకులు మాత్రం మారడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అందుబాటులో లేని ప్రత్యేకాధికారి..

పంచాయతీగా మారిన గ్రామంలో వెంటనే ఎన్నికలు నిర్వహించడానికి వీలులేక అప్పట్లో ప్రభుత్వం ప్రత్యేకాధికారిని నియమించింది. ప్రత్యేకాధికారి పంచాయతీల విధులతో పాటు వేరే రకాల విధులు ఉండటంతో వారు ఇటు వైపు కన్నెత్తికూడా చూడకపోవడంతో పెదతండాలో పాలన కుంటుపడిందనే ఆరోపణలున్నాయి. సంబంధిత ప్రత్యేకాధికారి ఎవరూ కూడా అందుబాటులో ఉండటంలేదని తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలంటూ ప్రజలు వాపోతున్నారు. సర్పంచ్ లేక రెండేళ్లుగా కార్పొరేషన్ పరిధిలో ఉండి, ఇప్పుడు మరో రెండేళ్ల నుండి ప్రత్యేకాధికారి పాలనలో ఉండి తాము సమస్యల పరిష్కారానికి నోచుకోక నరకం అనుభవిస్తున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

ఏదైనా గ్రామ కార్యదర్శే దిక్కు.

ఇటీవల ప్రభుత్వం పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించగా పెదతండాకు మాత్రం ప్రత్యేకాధికారిని నియమించకపోవడంతో ఇక ఉన్న ఒక్క అధికారి కూడా బాధ్యతల్లో లేకపోవడంతో దేనికైనా కేవలం గ్రామకార్యదర్శే అన్నింటికి దిక్కయ్యారు. కార్యదర్శి కూడా బదిలీపై వారం క్రితమే పెదతండాకు వచ్చారు. అంతకు ముందు పని చేసిన కార్యదర్శి ఏ మాత్రం పట్టించుకోలేదని బహిరంగంగానే ఆరోపణలు చేశారు. ఇప్పుడు కొత్త కార్యదర్శి వచ్చీ రాగానే ఎక్కడి సమస్యలు అక్కడే అపరిష్కృతంగా ఉండిపోవడంతో ఇప్పుడు ఆమె కూడా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది.

అన్నీ సమస్యలే..

పెదతండాలో కనీసం తాగునీరు దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వీధుల్లోని డ్రెయినేజీ ఉన్న మురుగునీటితో దోమలు స్వైరవిహారం చేస్తుండటం, దుర్గంధంతో జ్వరాల బారిన పడుతున్నారు. డ్రెయినేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే నాథుడు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మూడేళ్ల క్రితం పెదతండాలో రూ.5 కోట్లతో సీసీ రోడ్లు వేశారు. కానీ ఆరోడ్లు మొత్తం అప్పుడే మరమ్మతులకు గురయ్యాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. శుద్ధమైన తాగునీటి సరఫరా చేయాలని, పాడైన చేతిపంపులకు మరమ్మతులు చేయించాలని, డ్రెయినేజీల్లో చెత్తాచెదారం, పేరుకుపోయిన మురుగునీటిని తొలగించాలని, వెలగని వీధిలైట్లను అమర్చాలని, వీధులను శుభ్రం చేయించి బ్లీచింగ్ వేయించాలని, ఉపాధిహామీ పథకం కింద కూలీలకు పరిసడినన్ని జాబ్‌కార్డులు మంజూరు చేసి, ప్రతీ ఒక్కరికీ ఉపాధి పని కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు. అదేవిధంగా నెలలు తరబడి పెండింగ్‌లో వారి వేతనాలు విడుదల చేయాలని పంచాయతీ సిబ్బంది కోరుతున్నారు.

మురుగునీటితో ఇబ్బంది పడుతున్నాం..



వీధుల్లో, డ్రెయినేజీల్లో చెత్తాచెదారం, మురుగునీరు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. నెలరోజులైనా చెత్త తీయరు. దోమలు బాగా ఉన్నాయి. దీంతో జ్వరాలు వస్తున్నాయి. ఎవరికీ చెప్పుకోవాలో ఏమో అర్థం కావడంలేదు. – భూక్యా లక్ష్మి, పెదతండా.

తాగునీరు లేక అవస్థలు..



ఇంటింటికి నల్లా రావడంలేదు. మంచినీరు లేక అవస్థలు పడుతున్నాం. దూర ప్రాంతాలకు వెళ్లి మంచినీళ్లు తెచ్చుకుంటున్నాం. ఆ నీళ్లు కూడా బాగాలేకపోవడంతో వేరే మార్గం లేక అవే వాడుతున్నం. ఇప్పటికైనా తాగునీరు అందించాలి. – భూక్యా కాంతమ్మ, పెదతండా

సమస్యలు పరిష్కరిస్తాం

పంచాయతీలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తాం. పంచాయతీల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తాం. ఇప్పటికే డ్రెయినేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నారు. మిగిలిన సమస్యలు సైతం పరిష్కరిస్తాం. – ఎస్.కుమార్, ఎంపీడీఓ

లైసెన్స్ లేకుండా వాహనాలు ఇవ్వొద్దు



మాట్లాడుతున్న సీఐ రాజిరెడ్డి

ఖమ్మంరూరల్: లైసెన్స్ లేకుండా పిల్లలకు వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని ఇలా ఇస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ రాజిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కామంచికల్ హైస్కూల్‌లో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ మంచి అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. హెచ్‌ఎం జ్యోతి, నర్సింహారావు, మోహన్‌రావు, ప్రతాపనేని రఘు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యాదవులకు సముచిత స్థానం



మాట్లాడుతున్న మల్లిబాబు

ఖమ్మంగాంధీచౌక్: యాదవ కులానికి కాంగ్రెస్ ప్రాధాన్యం ఇచ్చి అనిల్‌కుమార్ యాదవ్‌కు రాజ్యసభ సీటిచ్చిందని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్ అన్నారు. శనివారం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయంలో అనిల్ కుమార్ యాదవ్‌కు కాంగ్రెస్ రాజ్యసభ సీటిచ్చిన సందర్భంగా కృతజ్ఞతా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మహాసభ ప్రతినిధులు దుబాకుల వెంకటేశ్వర్లు, బమ్మిడి శ్రీనివాస్, సత్తి వెంకన్న, చేతుల నాగేశ్వరరావు, జోనబోయిన పాపయ్య, గూడె భద్రయ్య, రాచబంటి వి, పాదిలి పెద్ద పాపారావు, కాల్వ నర్సింహారావు, పాదిలి నరేష్, చింతల ఉపేందర్, పాదిలి బిక్షం పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

ఖమ్మంఅర్బన్: దివంగత ముఖ్యమంత్రి, ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని టీడీపీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర నాయకుడు కూరపాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి కేతినేని హరిశ్చంద్ర ఆధ్వర్యంలో శనివారం సంతకం చేసిన పోస్ట్‌కార్డ్‌ను పోస్ట్‌బాక్స్‌లో వేసి మాట్లాడారు. వారితోపాటు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకుడు తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పోస్టుకార్డుల్లో సంతకం చేశారు.

నేలకొండపల్లి: ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు మండల కేంద్రంలో పోస్టుకార్డు ద్వారా రాష్ట్రపతి ని కోరారు.

ఐబీఓలో ప్రతిభ..

ఖమ్మం సహకారనగర్: ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్(ఐబీఓ) ఆధ్వర్యంలో ఇటీవల ఒలంపియాడ్ పరీక్షలు నిర్వహించగా ప్రతిభ కనబర్చిన వారికి నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బాధ్యులు రామకృష్ణ తెలిపారు.

సైన్స్‌లో తెలంగాణ విద్యారణ్య విద్యార్థిని..



అవార్డు అందుకుంటున్న రేష్మా

ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్(ఐబీఓ) ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో తమ విద్యార్థిని ఎస్‌డి.రేష్మా ప్రతిభ కనబర్చి సైన్స్ ఒలంపియాడ్ జిల్లా టాపర్‌గా నిలిచిందని తెలంగాణ విద్యారణ్య హైస్కూల్ చైర్మన్ డాక్టర్ పాపారావు, కరస్పాండెంట్ శ్రీవిద్యలు తెలిపారు. అదే విధంగా ప్రిన్సిపాల్ ఎస్‌కె.అఫ్జల్‌పాషాకు సైతం ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

మ్యాథ్స్‌లో రెజొనెన్స్ విద్యార్థి..



గాయత్రి తన్విషను అభినందిస్తున్న యాజమాన్యం

ఐబీఓ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షలో తమ పాఠశాల విద్యార్థిని కె.గాయత్రి తన్విష రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు రెజొనెన్స్ శ్రీనగర్ డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణిలు తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. హెచ్‌ఎం ఎం.ప్రసన్నరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడి చదవాలి

కామేపల్లి: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పాత లింగాల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డాక్టర్ విద్యాసాగర్ పరీక్షా సామగ్రిని వితరణగా అందించారు. ఎంఈఓ వెంకటేశ్వరరావు, ఎంఎన్‌ఓ నాగేశ్వరరావు, కిన్నెర నాగయ్య, స్వాతి, జ్యోతి, జమున, కవిత, పార్వతీ, సులోచన, ఉమా, అరుణ పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



ఖమ్మంమయూరిసెంటర్: కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర యూత్ ఆధ్వర్యాన నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు. యూత్ సభ్యులు సుంకర చిరంజీవి, ఆకుల సాయి, తుపాకుల సాయి, మహ్మద్ కరీం, జూపల్లి ప్రవీణ్, మహ్మద్ క్షారు , జగదీష్, అఖిల్, క్రాంతి, తరుణ్, అజయ్,సోందు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండలాధ్యక్షుడు భాషబోయిన వీరన్న, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణులు కేక్ కట్ చేశారు. పార్టీ ఉపాధ్యక్షులు భానోత్ రవి సర్పంచ్‌లు బోడ మంచానాయక్, వీరబోయిన మౌనిక శ్రీనివాస్, నిర్మల, తాత రవీందర్ కొప్పుల శ్రీనివాసరావు, అంజి, ఉపేందర్, మల్లయ్య, శ్రీను, పాపారావు, కృష్ణయ్య పాల్గొన్నారు.

నేలకొండపల్లి: తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా శనివారం మండలంలోని పలు ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు వెయ్యి మందికి బిస్కెట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో కేక్ కట్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులతో పాటు ప్రవేట్, ప్రభుత్వ కార్యాలయాలలో స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ విద్యావంతుల వేదిక కన్వీనర్ తెల్లగొర్ల లింగస్వామి, టీఆర్‌ఎస్ కార్మిక విభాగం నాయకులు నాగేశ్వరరావు, కందిమళ్ల శివప్రసాద్, ఖాసిం సాహెబ్, చిలకల భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి : మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కామేపల్లిలో కేక్ కట్ చేసి స్వీట్లను పంచారు. ఆంతోటి అచ్చయ్య, మూడ్ కృష్ణప్రసాద్ నాయక్, మల్లెంపాటి శ్రీనివాసరావు, అజ్మీర రాజునాయక్, కొనకంచి శంకర్, బన్సీలాల్, వెంకటస్వామి, నరసింహారావు, శంకర్ పాల్గొన్నారు.

ఎరువుల ధరలు పెంచితే చర్యలు



రికార్డులు తనిఖీ చేస్తున్న ఏడీఏ విజయచంద్ర

నేలకొండపల్లి: ఎరువులను ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.విజయ చంద్ర హెచ్చరించారు. మండలంలోని అప్పలనరసింహాపురం, పైనంపల్లి, మోటాపురం, నేలకొండపల్లి దుకాణాలను, మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలోని గోడౌన్‌లను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. స్టాక్ ప్రకారం నిల్వలు ఉన్నాయా లేదా అని స్వయంగా గోడౌన్లకు వెళ్లి ప్రత్యేకంగా లెక్కించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎరువులు రైతులకు సరిపడా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధరల విషయంలో ఒక్క పైసా ఎక్కువగా విక్రయించిన చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ-పాస్ ద్వారా అమ్మకాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అరుణకుమారి, వ్యవసాయ విస్తీరణాధికారులు తదితరులు పాల్గొన్నారు.

బంద్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు

ఖమ్మంమయూరిసెంటర్: కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ శుక్రవారం చేపట్టిన బంద్‌కు సహకరించిన వ్యాపారవర్గాలతో పాటు ప్రజలకు సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా కేంద్రప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రజలు బయటపెట్టారని వెల్లడించారు.

రేపు సేవాలాల్ జయంతి వేడుకలు

కూసుమంచి: శ్రీసంత్ సేవాలాల్ జయంతి వేడుకలను పాలేరు నియోజకవర్గ స్థాయిలో సోమవారం కూసుమంచిలో నిర్వహిస్తున్నామని, నియోజకవర్గంలోని గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ బాధ్యులు, అధికారులు వెల్లడించారు. శనివారం కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్‌ఐలు రాములు, లింగమూర్తి, సర్వేయర్ రవిపాల్గొన్నారు.

విధుల్లో చేరిన స్టాఫ్‌నర్సులు

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో శనివారం 24 మంది స్టాఫ్ నర్సులు విధుల్లో చేరారు. సీహెచ్‌సీ సెంటర్‌ని వంద పడకల ఆస్పత్రిగా మార్చడంతో 26 మంది స్టాఫ్ నర్సులకు పోస్టింగ్‌లు ఇవ్వగా 24 మంది చేరారు. ఈ మేరకు స్టాఫ్ నర్సులతో సీహెచ్‌సీ ఇన్‌చార్జ్ డాక్టర్ కృపా ఉషశ్రీ సమావేశం ఏర్పాటు చేశారు.

సన్మానం

ఖమ్మం మామిళ్లగూడెం: ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ లంకా వెంకటేశ్వర్లు శనివారం ఖమ్మం అర్బన్ సీఐ భానుప్రకాశ్‌ను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రిటైర్డు ఏఎస్సై బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

కామేపల్లి: గ్రామాల్లోని ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ రవీందర్ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ శ్రీరాణి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కామేపల్లి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలోని గోవింద్రాల సెంటర్‌లో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం బొడ్రాయితండాకు చెందిన తేజావత్ తేల కొత్తలింగాల నుంచి డోర్నకల్ వైపు బైక్ వెళ్తుండగా మరో బైక్ వచ్చి ఎదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తేలాకు గాయాలవ్వగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ఇన్నొవేషన్ సెంటర్‌తో నైపుణ్యాలు మెరుగు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కమిషనర్ ఆదర్శ్ సురభి, తదితరులు

ఖమ్మం సహకారనగర్: ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపర్చేందుకు ఇన్నోవేషన్ సెంటర్ దోహదపడుతుందని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్‌సురభి, టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హాలు అన్నారు. శనివారం నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ సెంటర్‌ను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించేందుకు వారిలో ఉన్న నైపుణ్యాన్ని, మారుతున్న పరిజ్ఞానానికి అనుగుణంగా పెంపొందించుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన ఆవిష్కరణలను రూపొందించాలంటే ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసం, నమ్మకం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, ఎస్.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి



'న్యూ ఇరా'లో నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నేర్చేందుకు లక్ష్య సాధనతో కృషి చేయాలని జిల్లావిద్యాశాఖాధికారి ఈ.సోమశేఖర శర్మ అన్నారు. శనివారం రాత్రి నగరంలోని న్యూ ఇరా పాఠశాల 29వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ సోమశేఖర శర్మ మాట్లాడుతూ భవిష్యత్తులో టెక్నాలజీ రంగంలో అనేక మార్పులు చోటు చేసుకోబోతున్నాయని, ఆ మార్పులకు తగ్గట్టుగా విద్యార్థులు సిద్ధమై అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. న్యూఇరా పాఠశాల చైర్మన్ ఐవి రమణారావు, డైరెక్టర్ పి.భూమేశ్వరరావు మాట్లాడుతూ... విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించటమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

విన్‌ఫీల్డ్ వార్షికోత్సవం..



'విన్‌ఫీల్డ్'లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈఓ సోమశేఖర శర్మ, పక్కన డైరెక్టర్లు పుల్లారావు, శ్రీకాంత్, కిషోర్ తదితరులు

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి ఈ.సోమశేఖర శర్మ అన్నారు. శనివారం రాత్రి ఎస్ఆర్ గార్డెన్స్‌లో విన్‌ఫీల్డ్ పాఠశాల 9వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల నరేంద్ర, చావా మధురి నారాయణరావు, పాఠశాల డైరెక్టర్లు గద్దె పుల్లారావు, మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'అభ్యాసన'లో ఫేర్‌వెల్ డే



పదోతరగతి విద్యార్థులతో అభ్యాసన యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని గోపాలపురంలోని అభ్యాసన సీబీఎస్ఈ స్కూల్ పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ డే నిర్వహించినట్లు డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, గొల్లపుడి రాంప్రసాద్, చైతన్య కృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.కవిత, ఏజీఎం వేముల విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

'గీతాంజలి'లో స్పోర్ట్స్‌డే

ఖమ్మం సహకారనగర్: నగరంలోని గీతాంజలి పాఠశాలలో శనివారం స్పోర్ట్స్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ టి.పద్మ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. మూడు రోజులుగా వివిధ రకాల క్రీడలు నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. పాఠశాల కరస్పాండెంట్ టివి అప్పారావు, డైరెక్టర్ టి.అరుణ్, సిబ్బంది పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న యాజమాన్యం పద్మ, అప్పారావు, అరుణ్